# Awareness about oral cancer.

epaper.eenadu.net

## ఓరల్ క్యాన్సర్‌పై అవగాహన

**బీబీనగర్, న్యూస్‌టుడే:** స్వస్థ్‌నారీ సశక్త్ పరివార్‌లో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్, ఫ్యామిలీ మెడిసిన్ విభాగం మురిపిరాల గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. దంతవైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత నోటి క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈఎన్‌టీ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ వేభావ్ చిట్నే ఓరల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, నివారణ చర్యల గురించి తెలిపారు. శిబిరంలో 104 మంది పాల్గొన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్ కాంబ్లే నేతృత్వంలో ఎంఎంయూ బృందం నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించారు. నర్సింగ్ ఆఫీసర్లు గుగ్లే శ్రీకాంత్, ప్రీతి, ఇంటర్న్‌లు రోహన్, ఇలీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఏఎన్ఎం కృష్ణవేణి, పాఠశాల ఛైర్మన్ జయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, ఆత్మకూర్ పీహెచ్‌సీ కలమ్మ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎయిమ్స్ వైద్యులు

Date : 30/09/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 03